వాయిస్ టుడే

హైదరాబాద్
ఆదివారం, 29 అక్టోబరు, 2023



## ప్రజల ప్రాణాలు పణంగా పెట్టి ఎన్నికల ప్రచార సభలా: కొల్లు

సూర్యాపేట/ కోదాడ: అక్టోబర్ 28 (వాయిస్ టుడే ప్రతినిధి.). వాహనాల్లో లెక్కకు మించి ప్రజలను ఎక్కించి ఎన్నికల ప్రచార సభలకు తరలిస్తూ రాజకీయ పార్టీల నాయకులు ప్రజల ప్రాణాలతో చెలగాట మాడుతున్న తీరు గర్హనీయమని తెలుగు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొల్లు వెంకటేశ్వరరావు విమర్శించారు. విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ రాజకీయ పార్టీల నాయకులు ఆటో, ట్రాక్టర్ లల్లో అపరిమితంగా ప్రజలను ఎక్కించి ప్రచార సభలకు తరలిస్తున్నారని చెప్పారు. ట్రాక్టర్ మనుషులు ప్రయాణించే వాహనం కాకపోయినా యాభై మందికి తక్కువ కాకుండా జనాన్ని ఎక్కిస్తున్నారని ఆరోపించారు. గ్రామాలలో వ్యవసాయ పనులకు పోకుండా కూలీలను బలవంతంగా ఆ కూలి డబ్బులు మేమిస్తామంటూ వృద్ధుల్ని, పదేండ్ల వయసున్న పిల్లల్ని సైతం వదలకుండా బలవంతంగా ప్రచార సభలకు తరలిస్తున్న వైనం పట్ల ఆందోళన వ్యక్తం చేసారు. ఇటీవల ముఖ్యమంత్రి పాల్గొన్న పాలేరు నియోజకవర్గ ప్రచార సభ సందర్భంగా సుమారు యాభై మంది ప్రయాణిస్తున్న ట్రాక్టర్ బోల్తా పడి ఇద్దరు చనిపోవడం, పలువురు గాయపడడం జరిగిందని గుర్తు చేసారు. ఈ దుర్ఘటనలో చనిపోయిన ఒక్కొక్కరికి యాభై లక్షలు, గాయపడిన వారికి పది లక్షల చొప్పున భారాస పార్టీ నగదు సహాయం అందించాలని డిమాండ్ చేసారు. వాహనాల్లో పరిమితికి మించి జనాలను ఎక్కించకుండా, ఎన్నికల నిబంధనావళిని కఠినంగా అమలు చేయాలని పోలీస్, ఎన్నికల అధికారులకు విజ్ఞప్తి చేశారు.

## ఆర్థిక ఇబ్బందులతో యువకుని బలవన్మరణం

వాయిస్ టుడే, బోధన్,ఎడపల్లి మండల, శనివారం, కేంద్రానికి చెందిన కళా రాంచందర్ (32) అనే యువకుడు ఉరి వేసుకుని బలవన్మరణానికి పాల్పడ్డాడు. ఎడపల్లి ఎస్సై విక్రం వెల్లడించిన వివరాల మేరకు మృతుడు రాంచందర్ వ్యవసాయం చేసుకుంటూ జీవనం కొనసాగిస్తూ గత 8నెలల క్రితం వివాహం చేసుకున్నాడు. ఆన్లైన్ లో డబ్బులు కట్టి మోసపోవడం తో తీవ్ర మనస్థాపం చెందడం జరిగిందని, చేసిన అప్పులు తీర్చే దారిలేక తన ఇంట్లో ఉరి వేసుకొని మృతి చెందాడని ఎస్సై విక్రమ్, పేర్కొన్నారు. మృతుని తల్లి సావిత్రి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు విక్రం తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహన్ని బోధన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారి.




## నడిగూడెం స్టేషన్ తనిఖీ

కోదాడ ,అక్టోబర్28 (వాయిస్ టుడే ప్రతినిధి.): సూర్యాపేట సుపరిండెంట్ ఆఫ్ పోలీస్ రాహుల్ హెగ్డే శనివారం సాయంత్రం నడిగూడెం పోలీస్ స్టేషన్ ని విజిట్ చేయడం జరిగినది. రికార్డులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. డి.ఎస్.పి ,సీఐ ,ఎస్ఐ ఎమ్ ఏడుకొండలు తదితరులు ఉన్నారు.

## బిజెపికి పెరుగుతున్న మద్దతు

**బిజెపిలో చేరిన తుల్జారావుపేట మాజీ సర్పంచ్**



సూర్యాపేట, అక్టోబర్ 28(వాయిస్ టుడే ప్రతినిధి) శనివారం తుల్జారావుపేట మాజీ సర్పంచ్ ధరావత్ జామ్లా నాయక్ బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వరరావు సమక్షంలో భారతీయ జనతా పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పేర్వాల లక్ష్మణ్ రావు, మాజీ ఎంపిటిసి బానోతు శుక్లాల్, మండల ప్రధాన కార్యదర్శి బిట్టు నాగరాజు, జిల్లా నాయకులు లకావత్ వీరన్న నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## హుజూర్ నగర్‌లో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి దృష్టి బొమ్మ దగ్ధం చేసిన కాంగ్రెస్ నాయకులు

సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి దృష్టి బొమ్మ ను కాంగ్రెస్ పార్టీ నాయకులు దగ్ధం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ నియోజకవర్గ అదేక్షుడు షేక్ సైదా మాట్లాడుతూఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి మాటలను వక్రీకరించి ప్రజలను మోసం చేసి ఓట్లు పొందాలని చూస్తున్నారని కాంగ్రెస్ పార్టీ మంచి మనసుతో రైతు బందు రైతు ,బీమా ప్రభుత్వ పథకాలన్నీ ఎలక్షన్ నిర్వహించే నాటికంటే ముందే ప్రజలకు చేరాలని ఎలక్షన్ కమిషన్ కు విన్నవిస్తే ప్రభుత్వ పథకాలు ఆపాలని ఫిర్యాదు చేశారంటూ తప్పుడు ప్రచారం చేస్తున్న దళితులను మోసంపూరితమైన ఉద్దేశం తో ఎన్నికల కోడ్ కి ముందే దళిత బంధు అర్హులైన ప్రతి ఒక్కరికి వెంటనే వారి అకౌంట్లో జమ చేయాలని డిమాండ్ చేశారు అదే కాకుండా పేద ప్రజలకు అర్హులైన పథకాలు అన్నిటిని కూడా మరియు పెన్షన్స్ ఇవ్వాలని కోరారు వారి ఓటు బ్యాంకు లబ్ధి కొరకు దీనిని వక్రీకరించి తనకు అనుకూలంగా మార్చుకొని దళితులను మోసం మోసం చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం సహించేది లేదని గట్టిగా వాక్యాన్ని ఇచ్చి చెప్పారు .హుజూర్ నగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి చేసే తప్పుడు ప్రచారాలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని, ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి భారీ మెజార్టీతో గెలుపొందుతున్నారన్నారు. రైతులను మోసం చేస్తున్నారు అని బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు అంటున్నారు కానీ రైతులను గుండె లో పెట్టుకుంది కాంగ్రెస్ పార్టీ రైతులకి ఏక కాల రుణ మాఫీ అని,ఉచిత విద్యుత్ అని, పంటకి గిట్టు పాటు ధర అని,కృష్ణ గోదావరి నదులపై ప్రాజెక్ట్స్ లు కట్టి రైతులకి ప్రజలకి నీళ్ళు అందించిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని గుర్తుచేసేరు.. బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు చేప్పే మయా మాటలు నమ్మే స్థితిలో ప్రజలు లేరు కావున ఇలాంటి దృష్ప్రచరలు మానుకొని మీరు ఏం అబిరుది చేసేరో చెప్పుకొని ఓట్లు అడిగితే బాగుంటుంది.. ఆమరోల త్యాగాలపై భోగాలనుభవిస్తున్న కేసీఆర్ కు తెలంగాణ ప్రజలే బుద్ధి చెప్పి గద్య దించుతారని తెలంగాణ ఉద్యమకారుల మేలుకొని కేసీఆర్ నియంత్రణ పాలనను చర్మ గీతం పాడాలని అన్నారు.

# ఓటును ఆయుధంగా చేసుకొని కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాన్ని ఓడించండి

**జాగో తెలంగాణ - ఓటు చైతన్య యాత్ర.**

**మాజీ ఐఏఎస్ ఆవునూరి మురళి**



మునగాల అక్టోబర్ 28 (వాయిస్ టుడే): జాగో తెలంగాణ ఆధ్వర్యంలో జిల్లాలో రెండువ రోజు కొనసాగుతున్న ఓటు చైతన్య యాత్ర కార్యక్రమం మునగాల మండల కేంద్రానికి శనివారం ఉదయం చేరుకుంది. ఈ యాత్రకి సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకులు, విద్యావంతులు, మేధావులు, ప్రజలు ఓటర్ల చైతన్య యాత్రకు ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జాగో తెలంగాణ కన్వీనర్ ఆకునూరి మురళి (రిటైర్డ్ కలెక్టర్), తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు అంబటి నాగయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని మళ్ళీ దోపిడీ వర్గాలకు అప్పజెప్పొద్దని ఓటు అనే ఆయుధంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను ఓడించాలని ప్రజలకు సూచించారు. సంక్షేమ పథకాల పేరుతో పేద ప్రజలకు ఏ ఒక్క పథకము అందించకుండా బీఆర్ఎస్ పార్టీ నాయకులకు మాత్రమే అందించి ప్రజాసంక్షేమం అనే పేరు చెప్పుకొని రాజ్యామేలుతున్నారని అన్నారు. ప్రభుత్వ ప్రజా ప్రతినిధులను ప్రశ్నిస్తున్న యువకులపై, ప్రజలపై పోలీసు కేసులు పెట్టి భయపెడుతున్నారని ఇలాంటి వారిని వచ్చే ఎన్నికల్లో ఓడించాలని పిలుపునిచ్చారు. ప్రభత్వ పాఠశాలలను చాలాచోట్ల విద్యార్థులల్లేక మూసివేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ కు ప్రజలపై ప్రేమ లేదని కుటుంబ స్వలబమే లక్ష్యంగా పనిచేస్తున్నారని విమర్శించారు. మన బిడ్డల జీవితాలు మారాలంటే నాణ్యమైన విద్య, వైద్యం, ఉపాధి కల్పించే వాళ్లకే ఓటు వేయాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ తప్పకుండా ఓటును వినియోగించుకోవాలని సూచించారు. వినాయక్ రెడ్డి, ప్రో లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ అధికారంలోకి వచ్చి 9 సంవత్సరాలు అవుతున్న నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించిన దాఖలాల లేవు పేపర్ లీకేజీలతో, పరీక్షల రద్దుతోనే కాలం దాటేస్తుంది తప్ప ఉద్యోగాలు ఊసు కూడా ఎత్తలేదు ఈ రాష్ట్ర ప్రభుత్వం. టిఎస్పిఎస్సిలో యువకులు నిరుద్యోగులు 30లక్షల మంది అప్లై చేసుకున్నారు కానీ కనీసం 50,000 మంది కూడా ఈరోజు వరకు ఉద్యోగ అవకాశాలు కల్పించలేదు అని ఆవేదన వ్యక్తం చేశారు. టిఎస్పిఎస్సి చేస్తున్న దౌర్భాగ్య పనుల మూలంగా నిరుద్యోగులు ఆత్మహత్య చేసుకునే పరిస్థితి నెలకొంది ఈ తెలంగాణ ప్రభుత్వంలో ఉందన్నారు. అందుకే నిరుద్యోగులు యువకులు చైతన్యవంతులై కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు చెబుతున్న మాయ మాటలకు ఆశపడకుండా ఆలోచించి ఓటు వేసి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలని ఓడించాలని ప్రజలను చైతన్యవంతం చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జాగో తెలంగాణ, తెలంగాణ ప్రజాస్వామిక వేదిక కమిటీ సభ్యులు నైనాల గోవర్ధన్, న్యూడెమోక్రసి రాష్ట్ర కార్యదర్శి సభ్యులు జె వి చలపతి రావు, సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి డేవిడ్ కుమార్, ప్రజాపంద రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు హన్మేష్, పివైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి రవి, కేవస్ ప్రదీప్, అరుణోదయ ఉదయగిరి, మట్టి మనుషులు పాండురంగారావు, చంద్ర రావు, ఉప్పల మట్టారెడ్డి, యుగంధర్ రెడ్డి, వట్టేపు కోటయ్య, డి సైదా, కోటయ్య, ప్రజా స్వామ్యవాదులు, విద్యావంతులు తదితరులు పాల్గొన్నారు.

## అసెంబ్లీ ఎన్నికల్లో అధికార బిఆర్ఎస్ పార్టీకి బుద్ధి చెప్పాలి: బుర్రి శ్రీరాములు



కోదాడ /మునగాల :అక్టోబర్ 28(వాయిస్ టుడే ప్రతినిధి): కోదాడ నియోజకవర్గం లో అధికార బి ఆర్ఎస్ పార్టీ కి నవంబర్ 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బుర్రి శ్రీరాములు అన్నారు. మండల పరిధిలోని కలకోవ గ్రామంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బుర్రి శ్రీరాములు మాట్లాడారు.కోదాడ నియోజకవర్గంలో దళిత బంధు,బీసీ బందు, డబల్ బెడ్ రూమ్ ఇండ్లు, పథకంలో లాంటి సంక్షేమ పథకాలు బి ఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు తప్ప అర్హులైన పేద ప్రజలకు ఇవ్వలేదని అన్నారు. ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అవినీతి అక్రమాలకు పాలు పడుతూ రాజకీయ విధానం లేకుండా చిల్లర రాజకీయాలు చేస్తూ బడుగు బలహీన వర్గాలకు చెందిన వారిపైన అక్రమ కేసులు పెట్టి దాడులు చేయించారని అలాంటి వ్యక్తి ఓడిపోతామని భావించి ఓట్ల కోసం చిల్లర రాజకీయాలు చేస్తూ నేను కూడా బీసీ బిడ్డను బలహీనవర్గాలకు చెందిన వ్యక్తినని చెప్పుకోవడం జరుగుతుందన్నారు. ఈ నియోజకవర్గ ఏర్పడి 45 సంవత్సరాల, నుండి ఏ ఎమ్మెల్యే కూడా ఈ వే విధంగా వ్యవహరించే తీరు లేదు అన్నారు. బలహీన వర్గాల అభ్యర్థిని చెప్పి ఎన్నికల్లో గెలిచేందుకు సర్వ ప్రయత్నాలు చేస్తున్నారని ఇలాంటి వ్యక్తి మరలా గెలిస్తే ఏ వర్గ ప్రజల వ్యక్తి నేను చెప్పుకుంటున్నారు వారి పైన దాడులు దౌర్జన్యాలు చేయిస్తారని కనుక ఇలాంటి వ్యక్తిని ఓడించాలని ప్రజలకు పిలుపునిచ్చారు.



## "కాంగ్రెస్ పార్టీకి షాక్ బిఆర్ఎస్ పార్టీలో చేరిక"

**బిఆర్ఎస్‌లో చేరిన మునగాల మాజీ జడ్పీటీసీ కోటేశ్వరరావు**

**కోదాడ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిన గొప్ప నాయకుడు సీఎం కెసిఆర్**

**ప్రజల కష్టసుఖాలు తెలిసిన బిఆర్ఎస్ పార్టీకే ప్రజలు పట్టం కడతారు**

**ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్**

మునగాల అక్టోబర్ 28 (వాయిస్ టుడే ) కోదాడ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన గొప్ప నాయకుడు సీఎం కెసిఆర్ అని కోదాడ అభివృద్ధి ప్రధాత, శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ , మాజీ ఇంచార్జి శశిధర్ రెడ్డి లు కోరారు. శనివారం కోదాడ పట్టణంలోని మునగాల మాజీ జెడ్పిటిసి గరినే కోటేశ్వరరావు, నేలమర్రి గ్రామానికి చెందిన 20 కుటుంబాలు , నర్సింహులగూడెం గ్రామానికి చెందిన సిపిఎం పార్టీ నుంచి 80మందికార్యకర్తలు, నడిగూడెం మండల కేంద్రానికి చెందిన వంద మంది కార్యకర్తలు ఎమ్మెల్యే బొల్లం సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. చేరిన వారికి ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.......సీఎం కెసిఆర్ నీ ముడోసారి ముఖ్యమంత్రిగా చూడాలని ప్రజలు పట్టుదలతో ఉన్నారు అని ఆయన అన్నారు.కాంగ్రెస్, బిజెపి పార్టీలకు ఇంకా అభ్యర్థులు దొరకడం లేదు అని ఆయన తెలిపారు.ప్రజల కష్టసుఖాలు తెలిసిన బిఆర్ఎస్ పార్టీకే ప్రజలు పట్టం కడతారు అని ఆయన ధీమా వ్యక్తం చేశారు.సంబంద వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందజేసిన గొప్ప సీఎం కెసిఆర్ అని ఆయన తెలిపారు.బిఆర్ఎస్ పార్టీ మ్యానిఫెస్టో నీ రాష్ట్ర ప్రజలందరూ స్వాగతిస్తున్నారు అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేట జిల్లా లో రెండు హత్యలను వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే ఐపీఎస్

సూర్యాపేట ,అక్టోబర్ 28(వాయిస్ టుడే జిల్లా ప్రతినిధి).

ఎస్పీ మాట్లాడుతూ.. ఈనెల 9వ తేదీ రాత్రి సూర్యాపేట పట్టణ పిఎస్ పరిది శ్రీరామ్ నగర్ కాలనీ నందు వివాహితుడు షేక్ రఫీ ఉరి వేసుకుని చనిపోయినట్టు, మృతి పై అనుమానాలు ఉన్నాయని సోదరుడు పిర్యాదు చేయడం జరిగినది. పిర్యాదు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తుండగా మృతిని భౌతికకాయం ను పోస్టుమార్టం చేయడం జరిగినది. పోస్టుమార్టం రిపోర్టు పై అనుమానాలు వచ్చిన దర్యాప్తు అధికారి ఇన్స్పెక్టర్ కేసులో టెక్నికల్ ఆధారాలను సేకరించి రఫీ హత్యకబడ్డడు అని గుర్తించి మృతిని బార్య నస్రీన్ ను, ఆమెతో సంభందం ఉన్న భూక్యా వెంకన్న ను అదుపులోకి తీసుకుని విచారణ చేయగా తన భర్తను తనతో సంబంధం ఉన్న వెంకన్న అతని స్నేహితులతో కలిసి పథకం ప్రకారం హత్యచేశామని మృతిని బార్య ఒప్పుకోవడం జరిగినది. ఇది ఇలా ఉండగా జూలై నెల 8 వ తేదీన రాత్రి సమయంలో వెంకన్న తన భార్యను బండిపై తీసుకుని సూర్యాపేట వస్తు మార్గం మధ్యలో చందుపట్ల వద్ద బైక్ ను కావాలని ప్రమాదానికి గురిచేసి బార్య రమాదేవినీ కోట్టి చంపి రోడ్డుప్రమాద మరణంగ చిత్రీకరించి ఎవ్వరికీ అనుమానం రాకుండా జిల్లా కేంద్రంలో రెండు రోజుల పాటు వైద్యం చేయించుకున్నాడు. ఈ మరణం పై వెంకన్న ను విచారించగా కావాలని ప్రమాదం చేసి హత్య చేసినట్లు ఒప్పుకున్నాడు.

ఇద్దరి అక్రమ సంబంధానికి అడ్డు వస్తున్నారని భూక్యా వెంకన్న తన భార్య రమాదేవి నీ పథకం ప్రకారం హత్య చేయగా షేక్ నస్రీన్ తన భర్త రఫి నీ ప్రియుడితో కలిసి మరో ఇద్దరు అక్కినపల్లి శ్రీశైలం, సారగండ్ల మధు అనే ఇద్దరు స్నేహితులతో కలిసి హత్య చేసింది. నలుగురు నిందితులను వారి వారి నివాసాల వద్ద అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించడం జరిగినది.

### నేర విధానము

భూక్యా వెంకన్న, అక్కనపల్లి శ్రీశైలం , సారగండ్ల మధు ముగ్గురు స్నేహితులు. భూక్యా వెంకన్నకు షేక్ నస్రీన్ అను ఆమెతో అక్రమ సంబందం పెట్టుకొనగా! అట్టి విషయం ఇద్దరి ఇండ్లలో తెలిసిన తరువాత, భూక్యా వెంకన్న,నస్రీన్



కలిసి భూక్యా వెంకన్న భార్యను, నస్రీన్ భర్త రఫీ ని అడ్డుతోలిగించుకొని ఇద్దరు కలిసి ఉండాలని నిర్ణయించుకున్నారు. పథకం లో బాగంగా తేదీ: 08-07-2023 రోజు రాత్రి 8 గంటల సమయంలో వెంకన్న అతని బార్య రమాదేవి కలిసి వారి స్వగ్రామం బళ్ళు తండా నుండి సూర్యాపేట కు వస్తున్న క్రమములో భీమళ తండాకు బండమీది చందుపట్లకు మద్య బండిని ప్రమాదానికి గురి చేసి పథకం ప్రకారంగా బార్య తలని పట్టుకొని బలంగా తలపై కొట్టి చంపి యాక్సిడెంట్ గా చిత్రీకరించినాడు, భూక్యా వెంకన్న కూడా రెండు రోజులు శ్రీహన్ హాస్పిటల్ అడ్మిట్ అయ్యి కోమలో ఉన్నట్లు నటించినాడు. (ఇట్టి విషయంలో చివ్వెంల పోలీస్ స్టేషన్ లో ఆక్సిడెంట్ మరణంగా గా కేసు నమోదు చేసినారు.) భూక్యా వెంకన్న భార్య మరణాంతరం షేక్ నస్రీన్ భర్త రఫీ వీరి అక్రమ సంబందం గురించి నస్రీన్ ఇంట్లో గొడవలు ఎక్కువ కావటంతో రఫీని చంపకపోతే ఇక వారికి మనశాంతి ఉండదని నిర్ణయించుకొని తేది: 09-10-2023 రోజు రాత్రి 1030 గంటల సమయంలో నస్రీన్ తన భర్త బయటకు పోయినది చూసి భూక్యా వెంకన్నకు ఫోన్ చేసి చెప్పగా! భూక్యా వెంకన్న, అక్కనపల్లి శ్రీశైలం , సారగండ్ల మధులు నస్రీన్ ఇంటిలోకి వెళ్ళి ఇంట్లో తలుపు చాటుకు దాచుకొని ఉండగా రాత్రి 11 గంటల సమయంలో రఫీ ఇంటిలోకి రాగానే ముగ్గురు కలిసి రఫీని గట్టిగా పట్టుకోని చేతులతో కొట్టి క్రిందపడవేసి గొంతు నులిమి చంపగా! నస్రీన్ బయట ఎవరు చూడకుండా తలుపులు వేసినది. రఫీ చనిపోయినది నిర్ణయించుకున్నాక చీరతో రఫీ గొంతుకు కట్టి హాలులో సీలింగ్ ఫ్యాన్ కట్టి రఫీ తానే ఉరివేసికొని ఆత్మహత్య చేసుకున్నట్లు గా చిత్రీకరించినారు. తదుపరి వారు నస్రీన్ ని బెడ్రూంలో ఉంచి గడియ పెట్టి భూక్యా వెంకన్న, అక్కనపల్లి శ్రీశైలం సారగండ్ల మధు బయటకు వచ్చి హాలు తలుపు లోపలి గడియని కిటికీ లోనుండి పొడువాటి కర్ర సహాయంతో పెట్టి ఎవరి ఇంటికి వారు వెళ్లిపోయినారు. పై రెండు హత్యలు సినీ పక్కిలో పథకం రచించి చట్టానికి దొరకుండా ఉండాలనుకున్నా సూర్యాపేట పట్టణ పోలీస్ వారు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి మిస్టరీ ని ఛేదించినారు.

### నిందితుల వివరములు

భూక్యా వెంకన్న వ,, 35 సం,,లు, వృత్తి: వ్యవసాయం, నివాసం: బాగ్యనగర్ కాలనీ, కుడకుడ, అక్కనపల్లి శ్రీశైలం వ,, 35 సం,, లు, వృత్తి: జేఎల్ఎం నడిగూడెం , నివాసం: సిరికొండ, మోతే మండలం సారగండ్ల మధు వ,, 24 సం,,లు, వృత్తి: వ్యవసాయం, నివాసం: నామారం, మోతే మండల షేక్ నస్రీన్ భర్త రఫీ, నివాసము: సూర్యాపేట పట్టణము. ఈ కేసును ఛేదించటంలో పర్యవేక్షణ చేసిన అదనపు ఎస్పి, సూర్యాపేట డి.ఎస్.పి లను, బాగా పనిచేసిన సూర్యాపేట పట్టణ ఇన్స్పెక్టర్ జి. రాజశేఖర్, ఎస్ ఐ లు యస్. కె. యాకూబ్, రవీందర్, ఐ.మహేంద్రనాద్ మరియు హెడ్ కానిస్టేబుల్ లు కరుణాకర్, కృష్ణ, సైదులు, ఆనంద్, మధులను, సుధాకర్ లను సూర్యాపేట ఎస్పి ఈ సందర్భంగా అభినందించడం జరిగినది. ఇట్టి కేసులను ఛేదించిన సిబ్బందికి ఎస్ పి రివార్డ్స్ ప్రకటించినారు.ప్రెస్ మీట్లో ఎం నాగేశ్వరరావు, నాగభూషణం, పాల్గొన్నారు.